

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,13 అక్టోబర్ 2025

8 పేజీలు





# భారీ అక్రమ షెడ్లు

## పర్మిషన్లు లేకున్నా యధేచ్ఛగా నిర్మాణం




- కార్ల షోరూం షెడ్ల నిర్మాణంలో అడుగడుగునా అక్రమాలు
- నిబంధనలకు తూట్లు
- కౌడా అధికారులదే కీలక పాత్ర!
- భారీగా ప్రభుత్వ ఖజానాకి కన్నం
- పెద్దయెత్తున ముడుపులు పుచ్చుకున్నట్లు ఆరోపణలు
- అందుకే... పత్రికల్లో వార్తలు వచ్చినా చర్యలకు వెనుకడుగు...?
- అధికారుల తీరుపై స్థానిక ప్రజల ఆగ్రహం
- 'కౌడా'లో డిప్యూటేషన్ సిబ్బందికి కోట్లలో ఆదాయం!
- కౌడాలో పాతుకుపోయి బ్రోకర్ పనులు
- ప్రతీ అక్రమ నిర్మాణానికి లక్షల్లో ఈ బ్రోకర్‌గార్ల దందా...!
- కార్ల షోరూం షెడ్ల నిర్మాణ యాజమాన్యం ఖజానాకు చెల్లించాల్సిన లక్షలాది రూపాయలు కట్టించాలంటూ డిమాండ్



అక్రమ కట్టడాలు నిలుపుదల చేయమని పంచాయితీ కార్యదర్శి ఇచ్చిన నోటీసు కాపీ




**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

కార్ల షోరూం పెద్ద షెడ్ల నిర్మాణంలో అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. 'కౌడా' లోని 'డిప్యూటేషన్' అవినీతిపరుల బ్రోకర్ పనులతో తీసుకున్న లక్షలాది రూపాయల లంచాలతో యాజమాన్యం నిబంధనలకు పూర్తిగా నీళ్ళొదిలేసినట్లు తేటతెల్లమవుతోంది. కాకినాడ రూరల్ మండలం వలసపాకల గ్రామ పంచాయితీ పరిధిలో యాపిల్ బార్ పక్కన అతి పెద్ద కార్ల షోరూం కోసం ఎటువంటి అనుమతులు లేకుండా బరితెగించి షెడ్ల నిర్మాణాలు సాగిస్తున్నారు. ఈ నిర్మాణాలు పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఖజానాకు లక్షల్లో నష్టం చేకూర్చేలా జరుగుతున్నట్లు సూర్యలో వచ్చిన సంచలన కథనం తీవ్ర దుమారం రేపింది. అయినా అవినీతి కంపులో దొర్లుతున్న కొందరు అధికారులు నిద్రలో జోగుతున్నారు. 'కౌడా'లో డిప్యూటేషన్‌లో ఉన్న ఓ బ్రోకర్ చేస్తున్న అకృత్యాలు అన్ని ఇన్ని కావని తెలుస్తోంది. ప్రతీ లేఅవుట్‌లో ఈ బ్రోకర్‌గాడికి లక్షల్లో మామూళ్ళు ఇవ్వాల్సిందే అట. అన్నీ నేను చూసుకుంటానని చెప్పి రూ.కోట్లు పోగేసినట్లు చెబుతున్నారు. ఆ బ్రోకర్ గాడి కనుసన్నల్లోనే ఈ అక్రమ నిర్మాణం సాగి అందరికీ పంచాలని లక్షల్లో లంచాలు దిగమింగినట్లు తేటతెల్లమైంది. కార్ల షోరూం అక్రమ నిర్మాణంపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

- మిగతా 2 లో..

## విద్య,సంక్షేమం - బీసీ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

-వాడపల్లి ఎమ్‌జెపి గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన మంత్రి,ఎమ్మెల్యే
-రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని ఎమ్.జె.పి. గురుకుల పాఠశాలలు ఏర్పాటు
-బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత



**ఉమ్మడిగోదావరిజిల్లాల సూర్యబ్యూరో :** తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్రబీసీ సంక్షేమ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవితఆదివారం కొవ్వూరు నియోజక వర్గంలో శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావుతో కలిసి పలుకార్యక్రమాలలో పాల్గొన్నారు. పర్యటన నేపథ్యంలో చాగల్లు మరియు

- తరువాయి 2లో..

## త్వరలో బిసీల కోసం రక్షణ చట్టం





- బీసీలకు ఆర్థిక, సామజిక న్యాయం కూటమితోనే సాధ్యం
- శెట్టి బలిజలకు అండగా ఉంటా - కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్
- మహిళలకు అండ, రక్షణ కవచంలా కూటమి ప్రభుత్వం : మంత్రి సవిత
- బీసీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత : మంత్రి నిమ్మల
- శెట్టిబలిజల విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేసిన మంత్రులు

**ఉమ్మడి గోదావరిజిల్లాల సూర్యబ్యూరో :** సమాజం లోసగభాగమైనబీసీలనుఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఉన్నతస్థానాలకు తీసుకెళ్ళిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కుతుందని కార్మికశాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం సాయంత్రం రాజ మహేంద్రవరంలో శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడిసత్తిబాబు ఆధ్వర్యంలో జరిగిన శెట్టిబలిజ విద్యార్థులకుఉపకారవేతనాలపంపిణీ కార్యక్రమం లో మంత్రి సుభాష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, నీటిపారుదలశాఖమంత్రి నిమ్మల రామా నాయుడు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసులు ముఖ్య అతిథిదులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సుభాష్ మాట్లాడుతూ

- తరువాయి 2లో..

## ప్రతి ఎకరాకు సాగునీరు అందడమే కూటమి లక్ష్యం

-నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని భారీ మధ్య తరహా చిన్న నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం జగ్గంపేట మండలం మామిడాడ గ్రామంలో స్వర్గీయ శ్రీ జ్యోతుల పాపారావు నీటిపారుదల పథకానికి మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన

- తరువాయి 2లో..

# భారీ అక్రమ షెడ్లు

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** కాకినాడ రూరల్ మండలం వలసపాకల గ్రామ పంచాయితీ పరిధిలో కార్ల షోరూం ఏర్పాటుకు అతి పెద్ద షెడ్ల నిర్మాణం జరుగుతోంది. ఈ నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుంచి ఇవ్వలేదు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన నాన్ లేఅవుట్ చార్జెస్‌గాని ఇంపాక్ట్ ఫీజులు కాని లక్షల్లో చెల్లించాలి.

చిల్లి పైసా కూడా చెల్లించలేదు. పాత షెడ్ నిర్మాణాలు పూర్తిగా తొలగించి... అతి పెద్ద షెడ్ నిర్మాణంతోపాటు మరో చిన్న షెడ్ నిర్మాణానికి చకచకా అక్రమంగా ఏర్పాట్లు పూర్తి చేసేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణం 'కౌడా' కార్యాలయానికి వెళ్ళే ప్రధాన దారిలోనే ఉంది. నిత్యం ఈ అధికారులు ఇలానే వెళతారు. అయినా అడ్డుకోలేదు. పంచాయితీ కార్యదర్శి మూర్తి అక్రమ కట్టడాన్ని ఆపమని నోటీసులు సైతం జారీ చేశాడు, ఈ విషయం కౌడా అధికారులకు తెలిపాడు... అయినా ఉలుకు లేదు పలుకు లేదు. జాతీయ తెలుగు సంచలన దినపత్రిక సూర్య జిల్లా పేజీలో ప్రధానవార్తకథనం ప్రచురితమైంది.. అయినా చర్యలు లేవు.. దానికి కారణం ఆ కార్యాలయంలో కొందరు డిప్యూటేషన్‌పై వచ్చి... కొన్ని ఏళ్ళుగా ఇక్కడే తిష్ట వేశారు. క్రింది స్థాయిలో విధులు నిర్వహిస్తున్నా... బ్రోకర్లుగా మారారు.

యాజమాన్యాలను బెదిరించో..లేక వారి బలహీనతలను ఆసరాగా చేసుకునో లక్షల్లో వారి నుంచి లాగడం... తలా పిడికెడుగా పంచడం.. లక్షల్లో బ్రోకర్ గాడు దండుకోవడం ఇదీ ఈ కార్యాలయ పరిస్థితి... ఇతగాడి బాగోతాలు అన్నీ ఇన్నీ కావట. సూర్య నిఘా బృందానికి ఫోన్లు చేసి మరీ ఈ బ్రోకర్ గాడి అవినీతి బాగోతం గురించి తెలుపుతున్నారు. ఇతగాడి కనుసన్నల్లోనే ఈ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లుగా చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంతోపాటు, ఈ బ్రోకర్ గాడి అరాచకాలు ఆపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పెనుమంట్ర వద్ద గోస్తానీ నదిలో పేరుకు పోయిన కిక్కిస

**– ఎస్ ఐ పర్రు నుండి మామూడూరు వరకు తొలిగింపు**

**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** పెనుమంట్ర మండలం ప్రధాన మురుగు డ్రైన్ అయిన గోస్తానీ నదిలో గత నాలుగు నెలలుగా పేరుకుపోయిన కిక్కిస ను తొలగించకపోతే ఎగువ నుండి వచ్చే మురుగు దిగువకు వెళ్లకుండా పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయని పల్లె పల్లెకు మన పితాని కార్యక్రమంలో సోమరాజు ఇల్లిందలపర్రులో రైతులు మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ దృష్టికి తీసుకు వచ్చారు. దీనితో వాటర్ డిస్ట్రిక్ట్ బోర్డు చైర్మన్‌తో మాట్లాడి యుద్ధ ప్రాతి పదికన వేల్పూరు నుండి మాముడూరు వరకు కిక్కిసను తొలగించాలని లేకుంటే రైతులు క్రాప్ హాలిడే అవకాశాలున్న నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. దీంతో ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులు పెనుమంట్ర వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వెలగలబులి రామిరెడ్డి పనులను శరవేగంగా నిర్వహించారు. ఎస్ ఐప ర్రు నుండి మాముడూరు వరకు సుమారు 18 కిలోమీటర్లు సుమారు కోటి 30 లక్షల వ్యయంతో తొలగింపుకు చర్యలు చేపట్టారు. 15 కిలోమీటర్ల పొడవునా పనులు పూర్తయ్యాయి మరో 3,4 రోజుల్లో మాముడూరు వరకు గోస్తానని కిక్కేస తొలగింపు జరుగుతుందని అత్తిలి డ్రైనేజీ ఏఈ వివేకానంద తెలిపారు. దీంతో రైతులకు పొలాల ముంపు సమస్య తీరిందని సార్వ పంటకు ముంపు ఇబ్బంది లేకుండా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ చొరవతో సమస్య పరిష్కరించారని రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## బాధిత వృద్ధురాలికి
## ఫ్రెండ్స్ అసోసియేషన్‌చే వీల్ చైర్ వితరణ

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఫ్రెండ్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులైన కవులూరి మహేష్ దంపతులు, శక్తి ప్రసాద్ దంపతులు కలసి సంయుక్తంగా నడవలేని స్థితిలో వున్న నాగమణి అనే వృద్ధురాలకు ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్ సదుపాయం కల్పించారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొని ఆమెకు పండ్లు,వస్త్రాలు అందించారు.

# విద్య,సంక్షేమం - బీసీ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటిపేజి తరువాయి

తాళ్లపూడి మండలాలకు చెందిన పదిమంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.4,50,500 విలువైన చెక్కులను మంత్రి చేతుల మీదుగా కొవ్వూరులో అందజేశారు. అనంతరం మంత్రి సవిత వాడపల్లి గ్రామంలోని బీసీ బాలుర వసతి గృహం మరియు మహాత్మాజ్యోతిరావుపూలే (ఎమ్.జె.పి.) గురుకుల పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ "ప్రజల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రభుత్వం వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని ఎమ్.జె.పి. గురుకుల పాఠశాలలు స్థాపన జరుగుతోందని పేర్కొన్నారు. వాడపల్లి మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజన నాణ్యతను పరిశీలించారు. "మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలవుతోందా..? మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా..?" అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆదివారం కావడంతో గురుకుల పాఠశాల వద్దకు వొచ్చిన విద్యార్థుల తల్లులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. ప్రభుత్వం ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, మరింత మెరుగ్గా పౌర సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. స్త్రీ శక్తి మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో ప్రయోజనం పొందుతున్నామంటూ మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రత కు ఆరోగ్య సంరక్షణ కు పెద్ద పీట వేసే క్రమంలో "ప్రతి వసతి గృహం, పాఠశాలలో సీసీ కెమెరాలు, మినరల్ వాటర్ ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సవిత తెలియ చేశారు. విద్యార్థులకు ప్రతి వారం వైద్య పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తల్లిదండ్రులతో విద్యార్థులు మాట్లాడేందుకు కాయిన్ బాక్స్ ఫోన్ సౌకర్యం కల్పించాం" అని తెలిపారు. ఈ సమయంలో కొందరు విద్యార్థులతో ఫోన్ ద్వారా వారి తల్లింద్రులతో మాట్లాడించడం జరిగింది. ప్రస్తుతం అద్దె భవనంలో ఉన్న ఈ గురుకుల పాఠశాలకు త్వరలో స్వంత భవనం నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల అంచనాలకు అనుగుణంగా సంక్షేమం మరియు అభివృద్ధి పథకాలను వేగంగా అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కష్టాల్లో ఉన్న కుటుంబాలకు సమయానుకూల సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురు మూర్తి, ఆర్డీవో రాణి సుస్మిత, బీసీ సంక్షేమ అధికారి బి. శశాంక, ప్రిన్సిపల్ వి ఆనంద్ రాజ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# త్వరలో బీసీల కోసం రక్షణ చట్టం

మొదటిపేజి తరువాయి

ఎన్టీ రామారావు పార్టీ పెట్టినప్పటి నుంచి బీసీలకు అండగా ఉన్నది తెలుగుదేశం ఒక్కటేననని స్పష్టంచేశారు. గత వైసీపీ పాలనలో బీసీ వర్గాల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని ఆయన ధ్వజమెత్తారు. జగన్ హయాంలో వందల మంది బీసీలను పొట్టన బెట్టుకున్నారని, అనేక మందిపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపారన్నారు. గతంలో తెలుగుదేశం ఇచ్చిన అనేక సంక్షేమ కార్యక్రమాలు 30 కి పైగా పథకాలను రద్దుచేసి బీసీలను ఆర్థికంగా ఎదగకుండా జగన్ అణగదొక్కారని విమర్శించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను సైతం తగ్గించి వేలమంది బీసీలకు రాజకీయ అవకాశాలు లేకుండా చేశారని ఆరోపించారు. బీసీల ప్రగతిని అడ్డుకోవడమే వైసీపీ ఏకైక లక్ష్యమన్నారు. బీసీల జోలికొచ్చే ధైర్యం కూడా ఎవరూ చేయటానికి వీల్లేకుండా బీసీ రక్షణ చట్టం తెస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు గౌరవప్రదమైన జీవనం రాష్ట్రంలో అందించడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టం రూపొందిస్తున్నట్లు మంత్రి సుభాష్ తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ ఇటీవలే చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేబినెట్‌లో తీర్మానం చేసి కేంద్రానికి సిఫార్సు చేశారన్నారు. ఆదరణ వంటి పథకాల అమలుకు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఇదే సమయంలో బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనకు చర్యలు చేపట్టారన్నారు. కులపరంగా, వ్యక్తిగతంగా దూషించినప్పుడు చర్యలు తీసుకునేలా చట్టం రూపొందిస్తున్నామన్నారు. ఏపీలో అమలు చేయబోయే బీసీ రక్షణ చట్టం దేశంలోనే తొలిసారని మంత్రి వెల్లడించారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. పేద విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వెనుకబడిన తరగతుల విద్యకు కూటమి అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు.

ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా శిక్షణ పొందిన బీసీ అభ్యర్థులు 250 మంది వరకూ టీచర్లుగా నియమితులయ్యారన్నారు. అనంతరం పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన శెట్టిబలిజ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతుల కింద 10 వేలు, 5 వేలు, 3,500 చొప్పున మంత్రుల చేతుల మంత్రుల మీదుగా ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. మంత్రి సుభాష్ సిఎస్ఆర్ నిధుల కింద రూ.10 లక్షలు, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడిపూడి సత్తిబాబు సమకూర్చిన మూడు లక్షలు వెరసి మొత్తం రూ.13 లక్షల రూపాయలు 297 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం, బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి, పలువురు బీసీ సంఘం నాయకులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తన ప్రాణం ఉన్నంత వరకు శెట్టిబలిజ కులస్తులకు ఎలాంటి అన్యాయం జరగనివ్వని సుభాష్ పునరుద్ఘాటించారు. తన అభివృద్ధికి బాటలు వేసిన శెట్టిబలిజల రుణం తీర్చుకొని వారికి అండగా నిలుస్తారని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.

## ప్రతి ఎకరాకు సాగునీరు అందడమే కూటమి లక్ష్యం

మొదటిపేజి తరువాయి

వహించగా ముఖ్య అతిథిగా మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న ఇర్రిపాక, మామిడాడ, నరేంద్ర పట్నం,కాండ్రేగుల, గొల్లలగుంట మర్రిపాక గ్రామాలకు సంబంధించి 3,500 ఎకరాలు ఆయకట్టుకు సాగునీరు ఈ పథకం ద్వారా అందుతుందన్నారు. ఈ పథకం పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మూడు కోట్ల 49 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు. మెట్టప్రాంత శివారువరకు సాగు త్రాగునీరు ఈ పథకం ద్వారా అందుతుందన్నారు. అలాగే తాళ్లూరు లిఫ్ట్ రిపేర్లునిమిత్తంరాష్ట్ర ప్రభుత్వం 54కోట్ల రూపాయ లను క్యాబినెట్ ఆమోదం తెలిపిందని త్వరలోనే ఆ పనులకు టెండర్లు పిలవడం జరుగుతుందని ఆయన చెప్పారు. ముఖ్యంగా ఈ రెండు ప్రాజెక్టులకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పట్టుదలతో మెట్ట ప్రాంత వాసులకు సాగు త్రాగునీరు అందుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదించే విధంగా ప్రయత్నం చేసి సాధించుకున్నారని ఆయన అన్నారు. జ్యోతుల నెహ్రూ నిర్భయంగా ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడే వ్యక్తిని సీనియర్ నాయకుడని రామనాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ టిడిపి నాయకులు ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు దేవరపల్లి మూర్తి, కొత్తకొండ బాబు, ఇరిగేషన్ అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్లు నిర్వహణ మరియు వాటి నియమాలపై అవగాహన కార్యక్రమం









**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్. ఎస్.ఎస్ విద్యార్థినులు రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా, రహదారి భద్రత మెరుగుపరచడానికి స్పీడ్ బ్రేకర్ల నిర్వహణ మరియు వాటి నియమాలపై అవగాహన కల్పించారు అని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ స్పీడ్ బ్రేకర్లు పై లైన్స్ వేయ్యడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి, ముఖ్యంగా పాఠశాలలు, ఆసుపత్రులు. నివాస ప్రాంతాల సమీపంలో, అలాగే ప్రమాదాల ఎక్కువగా జరిగే ప్రదేశాలలో వీటిని ఏర్పాటు చేయడం మరియు అవి తెలిసేలా చేయడం చాలా అవసరం అని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ కొన్ని ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటులో లేదా వాటికి సరైన సూచికలు పెట్టడంలో ఆలస్యం జరుగుతుంది,దీనివల్ల వాహనదారులు అకస్మాత్తుగా బ్రేకులు వేయాల్సి వస్తోంది ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎన్.ఎస్.ఎస్ విద్యార్థినులు స్పిడ్ బ్రేకర్లుకు తెల్లని లైన్స్‌గీసి, ప్రమాదాకర గోతులు చుట్టు వృత్తాకార సూచికలు ఏర్పాటు చేసారు. ఈ చర్యలు తీసుకోవడం ద్వారా రోడ్డు భద్రతను మెరుగుపరిచారుఅని తెలియ జేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ స్పీడ్ బ్రేకర్లు ఉన్నప్పుడు తప్పనిసరిగా వాహనాలను నెమ్మదిగా నడపాలి అని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్.శ్రీనువాస్, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.నవ్య, మరియు ఎన్.ఎస్.ఎస్. యూనిట్ వన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అబాకస్ శిక్షణ పిల్లలలో గణిత సామర్థ్యం, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంచుతాయి - డా.అడ్డాల




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సత్కలావాహినిలో కార్పగం సుందరంచే జాతీయ స్థాయి అబాకస్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ అబాకస్ అనేది లెక్కలు చేయడానికి ఉపయోగించే ఒక ప్రాచీన సాధనం అని, దీనిని తెలుగులో పూసలపాటీ అని కూడా అంటారని, ఇది ఒక దీర్ఘచతుంస్రాకారపు చెక్క చట్రమును కలిగి ఉంటుందని, ఈ చట్రంలో సమాంతరంగా కొన్ని తీగలు ఉంటాయని. ఈ తీగలకి కొన్ని పూసలు గుచ్చబడి ఉంటాయని, ప్రతి తీగకు ఉన్న పూసల సంఖ్య ఒక సంఖ్యలోని ఒక్కొక్క స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తుందని, సంఖ్యాశాస్త్రంలోని ప్రాథమిక విధానాలైన కూడిక, తీసివేత, గుణకారం, భాగహారం వంటి లెక్కలు చేయడానికి అబాకస్‌ను ఉపయోగించడం వలన చాలా సులభంగా లెక్కలు చేయొచ్చని తెలిపారు. ఇది మొట్టమొదటగా ఉపయోగించిన లెక్కల సాధనాలలో ఒకటని, ఎలక్ట్రానిక్ కాలిక్యులేటర్లు మరియు కంప్యూటర్లు వచ్చినప్పటికీ, అబాకస్ శిక్షణ పిల్లలలో గణిత సామర్థ్యం, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి మరియు వేగంగా లెక్కలు చేసే నైపుణ్యాన్ని మెరుగుపరచడానికి ఇప్పటికీ ఉపయోగించబడుతోందని అన్నారు.

అబాకస్ శిక్షకులు కర్పగం మాట్లాడుతూ ఈ శిక్షణలో, విద్యార్థులు తమ మనసులోనే అబాకస్‌ను ఊహించుకుని లెక్కలు కట్టడం నేర్చుకుంటారని, అబాకస్ ద్వారా గణితం చేయు విధానము, అబాకస్ ఉపయోగించి కూడికలు, తీసివేతలు ఎలా చేయాలో సులభంగా వివరిస్తామని, అబాకస్ బేసిక్ లెవెల్ .. అబాకస్ పరిచయం, పూసల విలువలు వంటి ప్రాథమిక అంశాలు, వేళ్లను ఉపయోగించి అబాకస్ లెక్కలు ఎలా చేయాలో నేర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలు చాలా పెద్ద సంఖ్యలు ఉన్న గుణకారం, భాగహారం వంటి లెక్కల ప్రశ్నలకు చాలా సులభంగా సమాధానాలు చెప్పారు. ఈ పిల్లల నైపుణ్యం చూసి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డా. అడ్డాల సత్యనారాయణ మరియు యువసేన సతీష్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డా. దీప్తి, పిల్లలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆదివాసీ డిఎస్సి సాధనకై చలో ఐటీడీఏ

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఆదివాసీ హక్కులు, చట్టాలు సాధనకై శాంతియుత ఐక్య పోరాటాలకు ఆదివాసులంతా సిద్ధం కావాలని ఏపీ ఆదివాసీ జేఏసీ పిలుపు నిచ్చింది. ప్రత్యేక ఆదివాసీ డిఎస్సీ ప్రకటించాలని, ఆదివాసీ హక్కులు, చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 13వ తేదీన చలో రంపచోడవరం ఐటీడీఏ కార్యక్రమానికి ఆదివాసులందరూ తరలిరావాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు అరకులో ఆదివాసీ నిరుద్యోగులకు 100శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీ నిరుద్యోగులతో భర్తీ చేస్తామని ఇచ్చిన హామీని ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ (టీఏసీ) ద్వారా తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని, ప్రత్యేక ఆదివాసీ డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని, ఆదివాసీ హక్కులు, చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని అల్లూరి సీతారామ జిల్లా రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని ఆదివాసీ నిరుద్యోగులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువతీ యువకులు, ఆదివాసీ సంఘాల నాయకులు, పెసా కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు అందరూ పాల్గొని



ఆదివాసులకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నిద్దాం అన్నారు. ముందుగా రంపచోడవరం ఐటీడీఏ నుండి శాంతియుతంగా ర్యాలీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# వైసిపి పార్టీ రాష్ట్ర సెక్రటరీగా "నెక్కంటి సాయిప్రసాద్"

**- వైస్‌ఛైర్మన్ నెక్కంటిని అభినందించిన కౌన్సిలర్లు, వైసిపి నాయకులు**



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్:** పెద్దాపురం మున్సిపల్ వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్‌ను వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర వైసిపి పార్టీ సెక్రటరీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్‌ను మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ మరియు కౌన్సిలర్ త్సలికి సత్యభాస్కరరావుతో పాటు కౌన్సిలర్లు కొట్టి పవన్‌కిశోర్, ఆరెళ్ళ వీర్రాఘవరావు, విజ్ఞపు రాజశేఖర్, వైసిపి నాయకులు సుబ్బారావు, చింతా శ్రీనివాసరావు, కోఆప్షన్ మెంబర్ వాసంశెట్టి గంగ, గడపా శివ, దాకమూరి రమేష్, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆయనను ఆదివారం పట్టణంలో వైస్‌ఛైర్మన్ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేకంగా అభినందించిన వారిలో ఉన్నారు.

# చాపరాయి వాగులో ఇరువురు గల్లంతు

# ఆచూకీ కోసం పోలీసులు గాలింపు

రంపచోడవరం,మేజర్‌న్యూస్ : పర్యాటక ప్రాంతాల్లో ఒకరోజు సరదాగా గడుపుదామని వచ్చిన పర్యాటకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రంపచోడవరం మండలం రంప సమీపంలోని కొత్త పాకల వద్ద చాపరాయి వాగులో ఇరువురు వ్యక్తులు ఆదివారం సాయంత్రం గల్లంతైనట్లు సమాచారం అందింది. కాకినాడ నుండి ఆరుగురు పర్యాటక ప్రాంతాలు తిలకించేందుకు వచ్చి ప్రమాదానికి గురైనట్లు తెలిసింది. వచ్చిన ఆరుగురు వ్యక్తుల్లో ఇరువురు చాపరాయి వాగులో దిగి ప్రమాదానికి గురైనట్లు తెలిసింది. ఈ విషయాన్ని రంపచోడవరం పోలీసులు ధ్రువీకరించారు. గల్లంతైన వ్యక్తులు ఆచూకీ కోసం గాలిస్తున్నామని, చీకటి పడటం వల్ల సోమవారం ఉదయం తిరిగి గాలింపు చర్యలు చేపడతామని పోలీసులు పేర్కొన్నారు. పూర్తి వివరాలు అందాల్సి ఉంది

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర చాలా కీలకం





**- కప్పల శ్రీధర్**
**- డిఎస్సీకి ఎంపికైన ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** సమాజానికి దిశ దశ నిర్దేశం చేసేది ఉపాధ్యాయులని అటువంటి ఉపాధ్యాయులు తమ గ్రామం నుండి ఎంపిక కావడం సంతోషమని డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్సీపి అధికార ప్రతినిధి కప్పల శ్రీధర్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం రావులపాలెంలోని తన కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఉపాధ్యాయుల సన్మాన సభ ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆత్రేయపురం మండల ర్యాలి గ్రామం నుండి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డిఎస్సీలో ఏడుగురు అభ్యర్థులు ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల తమ అభిమానాన్ని గ్రామస్తులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సోమవారం కార్యక్రమానికి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, సాంగ్ ఆఫ్ చెయ్ డైరెక్టర్ పీఎస్ఆర్ జైపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర సమాజం అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయుడిదే కీలక పాత్ర అని, ఒక ఉపాధ్యాయుడు సమాజంలోని అందర్నీ తయారు చేయగలరని, అది కేవలం ఒక ఉపాధ్యాయునికే సాధ్యమని, ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని, గురువును సన్మానించే అదృష్టం మాకు గర్వకారణం అని తెలిపారు. ఎంపిక కాబడిన ఉపాధ్యాయులు కాటూరు వంశీ కిరణ్, ఎలక్కాయల మణికుమారి భవాని, చిట్టూరి హిమబిందు, బట్టు శీను బాబు సన్మానం అందుకున్నారు. అదే గ్రామం నుండి సీనియర్ ఉపాధ్యాయులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నేటి యువతకు ఆదర్శప్రాయంగా ఉన్నటువంటి కె.వి.శేఖర్ ఇప్పటికే అనేక అవార్డులు అందుకున్నారని అలాగే ఇటీవల కాలంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మరియు గుడపాటి మాణిక్యాలరావు తన స్వయంకృషితో, దాతలు సహకారంతో పాఠశాలనే నిర్మించి తన అంకిత భావాన్ని చాటుకున్నారని దాంతో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నిక కావడం పట్ల మరింత సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే వీరిరువురిని కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాళిదాసు గంగాధరం, దిడ్ల విక్రమార్కుడు, గూడపాటి రాజేంద్రప్రసాద్, కాకి అర్జున్ రావు, పాలింగి చిట్ రాజు, దిడ్ల సురేష్, జక్కల వంశి తదితరులు పాల్గొన్నారు.

# చీడిగ శ్రీ కనక దుర్గమ్మ ఆలయం వద్ద భారీ అన్న సంతర్పణ





కాకినాడ రూరల్,మేజర్న్యూస్ : కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ చీడిగ గ్రామంలో చీడిగ దిబ్బల నందు కొలువైయున్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద దసరా మహోత్సవములు పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని, దసరా శరన్నవరాత్రులు సందర్భంగా ఆదివారం ఘనంగా భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం సుమారు 1000 మంది భక్తులకు ప్రసాదం అందించామనీ, దాతలు సహకారంతో ఉదయం 11.30 గంటల నుండి ప్రారంభించామని, అందరికీ రుచికరమైన వంటకాలతో అమ్మవారి ప్రసాదం అందేలా మా కమిటీ సభ్యులు అందరూ కలిసి వడ్డించినామని, అమ్మవారు కృప అందరికీ ఎల్లప్పుడూ ఉండాలని, అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారని తెలిపారు.

# జీఎస్టీ 2.0 ద్వారా ధరల తగ్గింపుపై వినియోగదారులకు అవగాహన

**- జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నేడే కొకనాడ షాపింగ్ సంబరాల కార్యక్రమం ప్రారంభం**
**- ఈ నెల 13 నుంచి 19 వరకు పైడా చలమయ్య కళ్యాణ మండపంలో నిర్వహణ**
**- జిల్లా వాసులు కుటుంబ సమేతంగా పాల్గొని సద్వినియం చేసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ,మేజర్న్యూస్ :** జీఎస్టీ 2.0 ద్వారా ధరల తగ్గింపుపై వినియోగదారులకు పూర్తి అవగాహన కల్పించే లక్ష్యంతో నేటి నుంచి ఎనిమిది రోజులపాటు కొకనాడ షాపింగ్ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కల్గించే విధంగా జీఎస్టీ శ్లాబులపై సంపూర్ణ అవగాహన కలిగించే లక్ష్యంతో ఈ నెల 13, సోమవారం నుంచి 19వ తేదీ వరకు కోకనాడ షాపింగ్ సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కాకినాడ దేవాలయం రోడ్డులో పైడా చలమయ్య కళ్యాణమండపం లో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 09 గంటల వరకు ఈ ఎగ్జిబిషన్/ అమ్మకాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ ఎగ్జిబిషన్లో హోమ్ అప్లయన్స్, సిమెంట్ డీలర్స్, స్పోర్ట్స్ ఎక్విప్మెంట్, మెట్రాస్, జిమ్,/ఫిట్నెస్, బుక్స్ స్టేషనరీ, హోటల్స్, హ్యాండ్లూమ్ వీవర్స్, హెల్త్/ లైఫ్ ఇన్సూరెన్స్, కెమిస్ట్ డ్రగ్గిస్ట్, ఫార్మింగ్ ఎక్విప్మెంట్, పెస్టిసైడ్స్, మ్యానుఫ్యాక్చర్స్ అసోసియేషన్స్ కు సంబంధించిన అన్ని రకాల ఎలక్ట్రానిక్ వస్తువులు, కిచెన్, మైక్రో ఇరిగేషన్, చేనేత, లైఫ్ ఇన్సూరెన్స్, గృహ ఉపకరణాలు, సోలార్ ప్యానల్స్ వంటి ఇతర అంశాలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.కాకినాడ జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ షాపింగ్ సంబరాల్లో ప్రతిరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా వాసులు కుటుంబ సమేతంగా పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ఇంకుడు గుంతలు తవ్వకాలపై ఆదిత్య విద్యార్థుల అవగాహన కార్యక్రమం

**- భూగర్భ జలాలను పెంచేది ఇంకుడు గుంతలే**
**- అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఇంకుడు గుంతలను తవ్వి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే సేవా కార్యక్రమాల్లో భాగంగా కళాశాల ప్రాంగణంలో ఇంకుడు గుంతలను తవ్వి వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ వర్షాకాలంలో ఒక ప్రణాళిక ప్రకారం ఇంకుడు గుంతలను విరివిగా తవ్వాలని వాన నీటిని వృధాగా పోనివ్వకుండా భూగర్భ జలాలను పెంపొందించాలని అన్నారు. కళాశాల ప్రాంగణంలో ఇంకుడు గుంతని సిద్ధం చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు. సేవా కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, ప్రతి ఆదివారం సేవకు కొంత సమయాన్ని కేటాయించడం అభినందించే విషయమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రహదారి భద్రత, హెల్మెట్ వాడకంపై అవగాహన

**- హెల్మెట్ ధరించండి సురక్షితంగా ఉండండి**
**- అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రహదారి భద్రతా మరియు హెల్మెట్ వాడకంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో ఆదిత్య డిగ్రీ కళాశాలలో రహదారి భద్రత మరియు హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని హెల్మెట్ ను ధరించాలని అన్నారు. అతివేగం ప్రమాదకరమని, సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవడానికి ప్రయత్నించాలని, అందరూ హెల్మెట్ వాడాలని పిలుపునిచ్చారు. అనంతరం వాలంటీర్లు బృందాలుగా విడిపోయి సాంబమూర్తి నగర్ మరియు పల్లంరాజు నగర్ ప్రాంతాలలో రోడ్డుపై వెళ్తున్న వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. హెల్మెట్ వలన కలిగే ప్రయోజనాలను తెలిపారు. ప్రతి ఆదివారం సేవకు కొంత సమయాన్ని కేటాయించడం అభినందించే విషయమని వైస్ ప్రిన్సిపల్ సి సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవం.. భక్తోత్సవం






- హనుమద్వాహనంపై కొలువుదీరిన కోనేటి రాయుడు
- భక్తజనంతో పులకించిన వాడపల్లి క్షేత్రం

ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ : చందన స్వరూపుడు శ్రీదేవి భూదేవి సమేత వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు కోదండరాముని అలంకరణతో హనుమ ద్వాహనంపై కొలువుదీరి ఆలయ పురవీధుల్లో విహరించి భక్తులకు అభయ ప్రదానం చేశారు. శనివారం పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహ వచనము, పంచామృత మండపారాధన, మహాస్నపనము, ప్రధాన హోమములు, దుష్టగ్రహ పరిహారార్థం మహా సుదర్శన హోమము, తోమాల సేవ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం స్వస్తి వచనము, ప్రధాన హోమములు, స్వామివారికి విశేషార్చన, చతుర్వేద స్వస్తి, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, రాత్రి కోదండరామ అలంకరణలో హనుమద్వాహన సేవ మొదలగు కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. మిరుమిట్లు గొలిపే విద్యుత్ అలంకరణలో సన్నాయి మేళం తాళాల నడుమ ఆలయ వీధుల్లో శ్రీనివాసుడు విహారం చేయడంతో ఆలయ పరిసరా లన్నీ భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగాయి. చైర్మన్ ముదునూరి వెంకటరాజు, శ్రావణి; ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, కనకదుర్గ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలి వచ్చి కార్యక్రమాలను తిలకించి పులకించారు. ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు బ్రహ్మోత్సవ సంబరాలకు హాజరయ్యారు. దీంతో ఆలయ పరిసరాలన్నీ గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించాయి. కోలాటం, కేరళ వాయిద్య బృందాలు, ఇతర నృత్య రూపకాలు అలరించాయి. ఉత్సవాలను తిలకించేందుకు దేవస్థానం ప్రత్యేక బస్సులు నడిపింది. ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది ఉత్సవాలు ప్రత్యేకతను చాటుకున్నాయి.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌లో బీసీ సంక్షేమం

- చేనేత-లేపాక్షి రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- బీసీ హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాలు,
 విద్యార్థుల ఆరోగ్య సంరక్షణపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- మంత్రి ఎస్. సవిత



రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో బీసీ హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచే దిశగా చర్యలు వేగవంతమవుతున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి శ్రీమతి ఎస్. సవిత తెలిపారు. ఆదివారం స్థానిక ప్రవేటు సమావేశ మందిరంలో (షెల్టాన్ హోటల్) ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బీసీసంక్షేమ,చేనేత,జౌళి,లేపాక్షిశాఖ అధికారుల తో మంత్రి సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ సంక్షేమం, విద్యా వసతుల మెరుగుదల బీసీ హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. "సామాజిక బాధ్యత కింద సిఎస్ఆర్ భాగస్వామ్యం ద్వారా బీసీ హాస్టల్స్ అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సదుపాయాలు నిరంతరంగా అందించాలి" అని సూచించారు. "దోమలురాకుండా మెస్‌లను శుభ్రంగా నిర్వహించాల న్నారు. వేడి చల్లార్చిన నీరు, తాజాగా వండిన ఆహారం మాత్రమే విద్యార్థులకు అందించాలన్నారు. విశ్రాంతి గదులు, తరగతి గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయట ఆహారం తీసుకురావద్దని మంత్రి ఆదేశించారు. "ప్రతి వసతి గృహం, గురుకుల పాఠశాలలో సీసీ కెమెరాలు, మినరల్ వాటర్ ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. విద్యార్థుల తల్లిదండ్రులు వారితో మాట్లాడేందుకు కాయిన్ ఫోన్ సౌకర్యం కూడా కల్పించామన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలు, వసతి గృహాల పరిశుభ్రతపై మాట్లాడుతూ, "వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులను మన పిల్లలుగా భావించి, ప్రతి అధికారి బాధ్యతగా చూడాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తరచూ గురుకులపాఠశాలలు, వసతి గృహాలు సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు, హాస్టల్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించాలని సూచించారు. వాతావరణ మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి." "తల్లితండ్రులు ఎంతో విశ్వాసంతో పిల్లల్ని హాస్టల్స్‌కు పంపుతున్నారు. ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మన బాధ్యత. పిల్లల విద్య, ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. చేనేత, లేపాక్షి రంగాలపై మాట్లాడుతూ "ఆప్కో లేపాక్షి విక్రయాలు పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆప్కో లో రెడీమేడ్ వస్త్రాలు కూడా అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందనీ, మేక్ ఇండియా - మేడ్ ఇండియా దిశగా స్వదేశీ ఉత్పత్తులను ప్రజల్లోకి తీసుకుని వెళ్లడం, అలవాటుగా మార్చుకోవడం లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. నాణ్యమైన లేపాక్షి ఉత్పత్తులను పెద్ద ఎత్తున ప్రదర్శించి, ప్రచారం కల్పించాలన్నారు. హ్యాండ్లూమ్, టెక్స్టైల్ రంగాల్లో ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలను లబ్ధిదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల్లో పథకాల అమలులో మరింత వేగం అవసరం" అని తెలిపారు. ఆ క్రమంలో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో 16 ఆప్కో షాప్స్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి, ఆంధ్రప్రదేశ్ బీసీ కోఆపరేటివ్ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి బి. శశాంక, బీసీ కార్పొరేషన్ ఇ.డి. శ్రీనివాస్, ఆప్కో జీఎం కే. పెద్దిరాజు, ఏబీసీడబ్ల్యూఒ ముత్యాల సుబ్బారావు, లేపాక్షి అధికారులు, మూడు జిల్లాల ఇతర క్షేత్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 13వ తేదీ సోమవారం యథాతథంగా పీజీఆర్ఎస్ కార్యక్రమం

- 1100 కాల్ సెంటర్
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార సమాచారం
- 9552300009 వాట్సాప్ గవర్నెన్స్
- పౌర సేవల కోసం సులభ మార్గం
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీజీఆర్ఎస్ కార్యక్రమం అక్టోబర్ 13వ తేదీ సోమవారం యథాతథంగా నిర్వహించ బడు తుందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు జిల్లా కేంద్రానికి రాకుండా తమ డివిజన్, మండల కార్యాలయాలు, గ్రామ/వార్డు సచివాలయాల్లోనే అర్జీలు అందజేయ వచ్చని కలెక్టర్ సూచించారు. ఫిర్యాదుల సమర్పణకు 1100 టోల్‌ఫ్రీ నంబర్ లేదా meekosam.ap.gov.in వెబ్‌సైట్ ఉపయోగించవచ్చని ఆమె తెలిపారు. అదేవిధంగా ఫిర్యాదు పరిష్కార స్థితి తెలుసుకోవడానికి 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) నంబర్‌కు కాల్ చేయవచ్చని, అలాగే ప్రభుత్వ పౌర సేవల కోసం 9552300009 వాట్సాప్ గవర్నెన్స్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు.

## ప్రజలందరికీ త్రాగునీటి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు



సామర్లకోట, మేజర్ న్యూస్ : ప్రైవేటు మంచినీటి కేంద్రాల తాగునీరు నోటికి రుచిగా ఉన్నప్పటికీ, కొన్నాళ్ళకు ఆరోగ్య సమస్యలు తప్పవని గ్రామీణ తాగునీటి విభాగం ప్రభుత్వ సలహాదారు తోట ప్రభాకర్ రావు హెచ్చరించారు. ప్రజలందరికీ త్రాగునీటి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు. సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో =బొ ఏఈలు, డిప్యూటీ ఎంపీడీవోల 7వ బ్యాచ్ శిక్షణ తరగతులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం సరఫరా చేసే తాగునీటిని ప్రజలందరూ తాగేలా నాణ్యత ప్రమాణాలు మెరుగుపడాలని సూచించారు. మండల స్థాయిలో =బొ ఇంజనీర్లు, డిప్యూటీ ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నీటిని సంరక్షించుకోపోతే 50 ఏళ్ల తర్వాత మనకు తాగునీరు దొరకదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తాగునీటి సరఫరాకు 10 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నట్లు ప్రభాకరరావు గుర్తు చేశారు. అధికారులు తాగునీటి సరఫరాను ప్రాధాన్య అంశంగా చూడాలని విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ ఖచీఎ ప్రసాదరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ రాజు లు ఉమాశంకర్, శ్రీనివాస్, సురేష్, పెద్దాపురం ఐజుజు స్వామి, పెద్దాపురం ాజుజు శ్రీరామ్, సీనియర్ ఫ్యాకల్టీ శేషబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం - పాల్గొన్న భక్తులు



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదం స్వీకరించారు. వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# కానూరులో విజయ శ్రీ హాస్పిటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం

**- కానూరులో పుట్టి కానూరుకు సేవ చేయాలని డాక్టర్‌గా డాక్టర్ ఎం.ప్రసన్నకుమార్ పాలింకి**



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు గ్రామానికి చెందిన కొమ్మిశెట్టి గంగయ్య సావిత్రమ్మ దంపతుల మనుమడు డాక్టర్ మాణిక్య ప్రసన్నకుమార్ పాలింకి జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్ గా మంచి పేరు ప్రఖ్యాతులు గడించి గుంటూరులో విజయశ్రీ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నెలకొల్పే పేదలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న డాక్టర్ ప్రసన్నకుమార్ పాలింకి తన పుట్టినిల్లు అయిన కానూరు గ్రామ ప్రజలకు ఎంతో కొంత సేవ చేయాలని ఉద్దేశంతో తరచూ వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా వైద్యం అవసరం ఉన్నవారికి తాను చేయగలిగినంత సాయం చేస్తూ ప్రజల ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఎమ్మెస్ జనరల్ సర్జన్ ఎన్నారై మెడికల్ కాలేజ్ మంగళగిరిలో కంప్లీట్ చేసి అదే కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసి ఆ అనుభవంతో వైద్యరంగంలో చక్కటి పేరు ప్రఖ్యాతలు పొందిన డాక్టర్ ప్రసన్నకుమార్ తరచూ వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేద బడుగు బలహీన వర్గాల వారికి ఎంతో కొంత సాయం చేయాలనే తపనతో ముందుకెళ్లటం చాలా శుభ పరిణామం. అక్టోబర్ 12వ తేదీ పెరవలి పెరవలి మండలం కానూరు గ్రామంలో రమా గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ప్రముఖ డాక్టర్లు డాక్టర్ కే నాగార్జున కపిల్ జనరల్ మెడిసిన్ విభాగంలో, డాక్టర్ రాజనాల మధు క్యాన్సర్ స్పెషలిస్ట్, డాక్టర్ కె పృథ్వీ కృష్ణ చిన్న పిల్లల వైద్య సేవలకు, డాక్టర్ గోపి కృష్ణ ఊటుకూరి ఇంటెన్సీ కేర్ విభాగానికి, డాక్టర్ కే వెంకటకృష్ణ కార్డియాలజీ వైద్య సేవలు, డాక్టర్ మృదుల బుద్ధన ఆర్థోపెడిక్ వైద్య పరీక్షలు, డాక్టర్ ఎన్వీ పద్మిని గైనకాలజీ సేవలు, డాక్టర్ కె అపర్ణ స్వాతి న్యూరాలజీ విభాగంలో, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి షుగర్, బిపి పరీక్షలు ఈసీజీ, ఎకో కార్డియాక్ పరీక్షలు ఉచితంగా నిర్వహించడమే కాకుండా అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 200 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. తదుపరి వైద్య చికిత్సలు అవసరమైన వారిని గుంటూరులోని విజయశ్రీ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తీసుకువెళ్లి మెరుగైన వైద్య సేవలు అందిస్తామని శిబిరం నిర్వాహకులు పాలింకి కల్కిమూర్తి, పాలింకి నాగమణి తెలియజేశారు. తమ ఆసుపత్రిలో ఎంప్లాయిస్ హెల్త్ కార్డుల ఫెసిలిటీ, ఇన్సూరెన్స్ కార్డుల ఫెసిలిటీ, ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి హాజరైన వారికి నిర్వాహకులు అల్పాహారం కూడా అందించారు. ఈ కార్యక్రమంలో కానూరు గ్రామ సర్పంచ్ భావన మధుపూర్ణ చందు, సొసైటీ చైర్పర్సన్ వాకలపూడి వీర్రాజు, పంచాయతీ వార్డు మెంబర్ బూరుగుపల్లి రాజు, కొమ్మిశెట్టి వెంకట కృష్ణారావు, ఆలం సుబ్బారావు, గంధం సత్యనారాయణ, కొమ్మిశెట్టి బాపిరాజు, కొమ్మిశెట్టి ఏడుకొండలు, కానూరు గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో "మైల్స్ ఫర్ స్మైల్స్" కార్యక్రమం

**- విష్ణు దంత వైద్య కళాశాల వైద్య బృందంచే గ్రామంలో ఇంటింటికి దంత పరీక్షలు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** భీమవరం విష్ణు డెంటల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ వారు గ్రామీణ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో "మైల్స్ ఫర్ స్మైల్స్" అనే ప్రజాహిత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అని ఇంచార్జ్ డాక్టర్ చైతన్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 12వ తేదీ ఆదివారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కొత్తపల్లి గ్రామములో విష్ణు డెంటల్ కాలేజీ వైద్య బృందం ఇంటింటికీ (డోర్ టు డోర్) వెళ్లి గ్రామస్తులకు ఉచితంగా దంత పరీక్షలు (ఓరల్ స్క్రీనింగ్) నిర్వహించింది. నోటి ఆరోగ్యం (ఓరల్ హెల్త్) యొక్క ప్రాముఖ్యత, దంతాలను శుభ్రంగా ఉంచుకునే పద్ధతులు మరియు నోటి వ్యాధుల నివారణ గురించి కొత్తపల్లి గ్రామస్తులకు పూర్తి అవగాహన కల్పించారు.?దంత చికిత్సలు అవసరమైన గ్రామస్తులను, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు, పెరవలిలోని కొత్తపల్లి రోడ్డులో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఎదురుగా గల విష్ణు డెంటల్ కేర్ బ్రాంచ్‌కు రిఫర్ చేయడం జరిగింది. విష్ణు డెంటల్ కేర్ పెరవలి బ్రాంచ్ ద్వారా పెరవలి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు నాణ్యమైన దంత వైద్య సేవలు గ్రామీణ ప్రజలకు మరింత సులభంగా అందుబాటులోకి వచ్చాయి.

# 'రంగరాయ'లో అసంపూర్తిగా ఉన్న గర్ల్స్ హాస్టల్‌ను పూర్తి చేసేందుకు చర్యలు





**- కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ హామీ**
**- పూర్వ విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి హాస్టల్ భవనాలు పరిశీలన**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రఖ్యాత మెడికల్ కాలేజ్‌గా ప్రసిద్ధి చెందిన రంగరాయ మెడికల్ కాలేజ్‌లో అసంపూర్తిగా ఉన్న హాస్టల్ భవనాలను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

ఆదివారం 'రంగరాయ' పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు డా. ఆనంద్, డాక్టర్ వాడ్రేవు రవి తదితరులు క్యాంపు కార్యాలయంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌తో భేటీ అయ్యి గర్ల్స్ హాస్టల్ దుస్థితిని వివరించారు, సౌకర్యాలు లేమి, శిథిలావస్థకు చేరిన గర్ల్స్ హాస్టల్ భవనాలను పరిశీలించి, నిధుల కొరతతో అసంపూర్తిగా నిలిచిపోయిన హాస్టల్ భవనాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అప్పటికప్పుడు పూర్వ విద్యార్థులు, కళాశాల అధ్యాపకులతో కలిసి గర్ల్స్ హాస్టల్ భవనాలను పరిశీలించారు, అలాగే అసంపూర్తిగా నిలిచిపోయిన నూతన హాస్టల్ భవనాలను పరిశీలించి, గుత్తెదారులతో చర్చించారు. గత ప్రభుత్వం హయంలో రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో భవనాలు అసంపూర్తిగా నిలిచిపోయాయని ఎంపీ ఉదయ్ ఆవేదన వ్యక్తం చేశారు.

అసంపూర్తిగా ఉన్న జి ప్లస్ 4 గర్ల్స్ హాస్టల్‌తో పాటు జి ప్లస్ 3 బాయ్స్ హాస్టల్ లను పూర్తి చేసేందుకు సుమారు 35 కోట్లు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేయగా, ఏపీఎంఐడిసి తో పాటు కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రాబట్టేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. అనంతరం అయన గర్ల్స్ హాస్టల్లో విద్యార్థినిలతో భేటీ అయ్యి హాస్టల్లో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు, అలాగే ఏ సమస్య వచ్చినా ఒక సోదరుడిగా మీకు అండగా ఉండడంతో పాటు, కూటమి ప్రభుత్వ హయాంలోనే హాస్టల్ భవనాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్, రామ్ కోశా అధ్యక్షులు డా.ఆనంద్, డా.వాడ్రెవు రవి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి గాయాలు

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి గాయాలైనట్లు స్థానిక ఎస్సై శివ నాగబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ భవానిపురం నాకు చెందిన మాకిన దేవేంద్ర వయసు 29 సంవత్సరాలు అనే అతను ఆకుల సాంబశివరావు అనే ఆసామి వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు, సాంబశివరావు ఫ్యామిలీని తీసుకుని అన్నవరం గుడికి దర్శనం మరియు వివాహం నిమిత్తం కారులో వచ్చి వివాహం అయిన అనంతరం వారి ముగ్గురు అన్నవరం నుండి విజయవాడకు బయలుదేరినట్లు, శనివారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో, మార్గమధ్య లో గండేపల్లి మండలం మురారి గ్రామ శివారుకు వచ్చేసరికి ముందు వెళ్తున్న లారీ డ్రైవర్ స్పీడుగా అజాగ్రత్తగా నడిపి సడన్ బ్రేక్ వేగా వాహనం నడుపుతున్న దేవేంద్ర అదుపు చేయలేక సదరు లారీ వెనుక భాగమును బలంగా గుద్దగా వెనక నుండి మరొక వాహనం వచ్చి గుద్దగా, కారు నడుపు తున్న దేవేంద్రకు బలమైన గాయాలయి అక్కడికక్కడే చనిపోయినట్లు, డ్రైవర్ పక్క సీట్లో కూర్చుని ఉన్న సాంబశివరావుకి తలకు గాయాలైనట్లు వెనక కూర్చున్న సాంబశివరావు భార్య వెంకటరమణమ్మకు ఎటువంటి గాయాలు కానట్లు, సాంబశివరావు ఇచ్చిన స్టేట్మెంట్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## దూసరపాములో అసాంఘిక కార్యకలాపాలపై అవగాహన




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని దూసరపాము గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలపై ఎస్సై శివకుమార్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా గంజాయి పండించడం, ట్రాన్స్పోర్టేషన్ చేయడం, సారాయి కాయడం, విక్రయించడం వంటి చర్యలకు పాల్పడరాదన్నారు. ఎన్ డి పి ఎస్ (గంజాయి), ఫోక్ షో యాక్ట్, ప్రకారం నేరస్తులపై కేసు నమోదు చేస్తే జీవితాలు నాశనం అవుతాయన్నారు. అలానే గ్రామాల్లో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. బైకులు కార్లు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకుని డ్రైవింగ్ చేయాలన్నారు. అలానే డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహన పత్రాలు వెంటపెట్టుకొని రావాలని, చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# భక్తజనంతో పోటెత్తిన వాడపల్లి క్షేత్రం

**- అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం**
**- వెంకన్న సన్నిధిలో తెలంగాణ హైకోర్టు జడ్జి మాధవి దేవి**





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయం ఆదివారం భక్తజనంతో పోటెత్తింది. బ్రహ్మోత్సవాలు, ఆదివారం కావడంతో వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని తెలంగాణ హైకోర్టు జడ్జి మాధవి దేవి, మచిలీపట్నం జిల్లా జడ్జి పాండురంగారెడ్డి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. నిత్య అన్నదాన పథకానికి విజయవాడ కానూరు కు చెందిన జన్ను రమేష్, లావణ్య దంపతులు రూ.1,00,116 లు విరాళంగా సమర్పించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

# ఉచిత వైద్య శిబిరంలో 300 మందికి వైద్య సేవలు





**– రోగులకు వారి సహాయకులకు అన్నదానం**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజమండ్రి వారి అధ్వర్యంలో స్థానిక సిరిగిందలపాడులోని రామకృష్ణ మిషన్ వైద్యశాల వద్ద ఆదివారం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలియచేసారు. ఈ వైద్య శిభిరంలో రామకృష్ణ మిషన్ క్యాంప్ ఇంచార్జి, స్వామి లోకమయనంద మహారాజ్ పాల్గొని వైద్య సేవలను పర్యవేక్షించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ రాయుడు శ్రీనివాస్, డాక్టర్ ఎస్. సంపత్ కుమార్, డాక్టర్ ఉమా మహేష్ పాల్గొని సుమారు 300 మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలియచేసారు. ఈ వైద్య శిబిరంలో అవసరమైన 65మందికి రక్తపరీక్షలు, 13మందికి థైరాయిడ్ పరీక్షలు నలుగురికీ ఇ.సి.జి లు,10 మందికి ఎక్స్ రే లు, 12మందికి ఫిజియథెరపీ చేసినట్లు స్వామిజీ తెలిపారు. కాగా వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి, 90 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి 27మందికి కళ్లజోళ్లు, 18మందిని కంటి ఆపరేషన్లు నిమిత్తం వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రికి తరలించారు. రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. ఏజెన్సీ గ్రామాల్లో రామకృష్ణ మిషన్ అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామిజీ విజ్ఞప్తి చేసారు. ఈ వైద్య శిబిరంలో పరమహంస యోగానంద ప్రోగ్రాం మేనేజర్ చంటిబాబు, మెడికల్ క్యాంపు కో–ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న రోగులకు, వారి సహాయకులకు అన్నదానం నిర్వహించినట్లు స్వామిజీ తెలిపారు.

# 'సుప్రీం' చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడి హేయమైన చర్య

**– తక్షణమే న్యాయవాదిని అరెస్టు చేయాలి**



**ఏలూరు, మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌పై న్యాయవాది రాకేష్ కిషోర్‌దాడికి యత్నించడం హీనమైన చర్యగా భావిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంవద్ద ఆల్ ఇండియా అంబేద్కర్ యువజనం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సంతోష్ కుమార్ సారథ్యంలో ఆదివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ గవాయ్‌పై న్యాయవాది రాకేష్ కిషోర్ ప్రవర్తన రాజ్యాంగ విరుద్ధమైన క్రియగా భావిస్తూ ఈ చర్యను ఖండిస్తూ తక్షణమే ఆయ నపై సుమోటోగా కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌డిఏ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి ఎస్సీ సామాజిక వర్గంపై చిన్న స్థాయి నుండి దేశ అత్యున్నత స్థాయి వ్యక్తులపై వరకు దాడులు జరుగుతు న్నాయని, ఇది హీనమైన చర్యగా భావిస్తున్నామన్నారు. ఏలూరు జిల్లా బీఎస్పీ అధ్యక్షులు చిర్ర భరత్ మాట్లాడుతూ ఈ దేశంలో సనాతన ధర్మం పేరుతో మీద దౌర్జ న్యాలు చేయడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. ప్రజా స్వామ్యదేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.మత్తే బాబి ఏ.విజయ్ కనికెల్లి మురళీకృష్ణ మాట్లాడుతూ 145 కోట్ల జనాభా యోగక్షేమాలతో భావించాలంటే భారత రాజ్యాం గాన్ని కాపాడుతూ మానవ విలువలను మానవ హక్కులను కాపాడాలి అన్నారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ బొద్దుల స్వరూప్ పాము మాన్సింగ్ నాగేంద్రప్రసాద్ కనికెల్లి రవి ప్రసాద్ కర్ణికోటి దిలీప్,రాగోలు సురేష్,పల్లి విజయ్‌జాన్సన్ ఎంపిటిసి పాల్గొన్నారు.

# డిఎస్‌సిలో ఉద్యోగాలు పొందిన వారికి శాఖా గ్రంథాలయంలో సత్కారం

**నరసాపురం,మేజర్ న్యూస్:** ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం నందు పుస్తకాలు, పత్రికలు చదువుకొని 2025 మెగా డిఎస్సిలో ఉద్యోగాలు సాధించిన విజేతలను గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమారి ఆధ్వర్యంలో సత్కరించారు.ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్తరంగినీడి సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నరు. 14 మంది విజేతలును సన్మానించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఆత్మూరి రమ,ట్రెజర్ సమత, పాస్ట్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్,సుధీర్ మోహన్, సూర్యం బాబు జీవన్ కుమార్, రామ కృష్ణ ,నాగవల్లిదేవి, శ్యామ్ గ్రంథాలయ పాఠకులు విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు.

# ఘాట్ రోడ్‌లో టెంపో వాహనం బోల్తా

**– 15 మంది పర్యాటకులకు గాయాలు**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో పర్యాటక ప్రదేశాలను తిలకించేందుకు వచ్చిన యువకులు ప్రమాదం బారిన పడ్డారు. మారేడుమిల్లి – చింతూరు ఘాట్ రోడ్‌లో ఆదివారం మధ్యాహ్నం ఒక టెంపో ట్రావెలర్ వాహనం అదుపుతప్పి లోయలో పడడంతో వాహనంలో ప్రయాణం చేస్తున్న సుమారు 15 మంది గాయపడ్డారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు పరిసర ప్రాంతాలకు చెందిన 14 మంది యువకులు మారేడుమిల్లి అటవీ ప్రాంతాలను చూసేందుకు వచ్చి మోతుగూడెం సమీపంలోని పొల్లూరు జలపాతాన్ని చూసేందుకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. అయితే ప్రమాద తీవ్రత వలన ఆరుగురు తీవ్రంగా గాయపడగా, మరో 9 మంది యువకులు స్వల్ప గాయాలతో ప్రమాదం నుండి బయటపడ్డారు. ప్రమాదం జరిగిన తర్వాత ఆ మార్గం గుండా వెళుతున్న వాహన సిబ్బంది, ప్రయాణికులు ప్రమాదంలో చిక్కుకున్న క్షతగాత్రులకు సహాయ చర్యలు చేపట్టారు. గాయపడినవారిని సమీపంలోని ఆసుపత్రులకు చికిత్స కోసం తరలించారు. పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘాట్ రోడ్‌లో తరచూ ప్రమాదాలు జరగడంతో ప్రజలు, ప్రయాణికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో పర్యాటకులు పెద్ద సంఖ్యలో ఏజెన్సీ ప్రాంతాలకు తరలివచ్చారు. అయితే ఘాట్ రోడ్‌లో కొండ మలుపులు కొత్తగా వచ్చేవారికి సరైన అవగాహన లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

## ఇరువురికి రూ.30 వేలు సహాయం చేసిన మంత్రి సుభాష్





**రామచంద్రపురం/ కె. గంగవరం, మేజర్ న్యూస్ :** వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఒక వ్యక్తికి, మరో చిన్నారికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అండగా నిలిచి ఇరువురికి రూ.30 వేలు ఆర్థిక సహాయం అందించి ఆపన్న ఆస్తం అందించారు. వివరాల్లోకెళితే రామచంద్రపురం మండలం వెల్ల సావరం గ్రామానికి చెందిన నందికొల్ల దుర్గాదేవికు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు, అలాగే కె. గంగవరం మండలం అద్దంపల్లి గ్రామానికి చెందిన రుద్రాక్షల వీరబాబు గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. వీరబాబు మెరుగైన ఆరోగ్య చికిత్స నిమిత్తం రూ.20 వేలు చెక్కును ఆర్థిక సహాయంగా అందించారు. కష్టకాలంలో ఉన్న తమ కుటుంబాలకు ఆసరాగా నిలిచిన మంత్రి సుభాష్ కు ఇరు కుటుంబాల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సేవా నిరతకి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో మెరిసిన ప్రతిభ విద్యార్థులు



సామర్లకోట, మేజర్ న్యూస్ : ఈ నెల 9 మరియు 10వ తేదీలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సామర్లకోట గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్స్‌లో జరిగిన మండల స్థాయి పాఠశాలల క్రీడాపోటీలలో భాగంగా వివిధ విభాగాలలో సామర్లకోట పట్టణ ప్రతిభ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచి జిల్లా స్థాయికి ఎన్నిక కాబడ్డారు. ఈ సందర్భంగా పాఠశాలనుండి ఎన్నిక కాబడిన ఈ క్రింది విద్యార్థినులు :9-10-2025 న జరిగిన చెస్ అండర్ - 14లో 8వ తరగతి విద్యార్థులు - ప్రథమ స్థానంలో ఎన్. ఎల్. ఎన్. నిహాల్, ద్వితీయ స్థానంలో ఎ. తేజ్ సుదీప్‌లు, ఖో ఖో అండర్ 19లో ప్రథమ స్థానంలో ఐ. మణికంఠ -9వ తరగతి, మరియు 10 న జరిగిన చెస్ అండర్ 14 లో- ప్రథమ స్థానంలో 9వ తరగతి విద్యార్థిని మట్టపల్లి దేవీ జాహ్నవి, ద్వితీయ స్థానంలో 6వ తరగతి విద్యార్థిని సానా సుభాని షా, వాలీ బాల్ అండర్ - 14లో ఎన్నికైన 4రు విద్యార్థినులు డి.దేవి, కె.పావని, కె.శ్రావణ జ్యోష్ణవి - 7వ తరగతి మరియు వి. అనుదేవి యక్షిత-9వ తరగతి, వాలీ బాల్ అండర్17లో కె. సాయి లక్ష్మీ తులసి - 9వ తరగతి, ఖోఖో అండర్ 14 లో 7వ తరగతి విద్యార్థినులు ఎస్. అమృత వైష్ణవి మరియు కె. లలిత లాస్య " లను, విద్యార్థులకు తర్ఫీదు నిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు మురళి కృష్ణ, సాయి లక్ష్మిలను పాఠశాల కరెస్పాండెంట్ ఎస్.వి.వి.జి. ప్రకాష్, ప్రిన్సిపాల్ టి.సునీత, వైస్ ప్రిన్సిపపాల్ శ్రీగౌరి, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## లారీ ఢీ కొని మోటారు సైకిలిస్టు మృతి



**భీమడోలుమేజర్ న్యూస్ :** మండలంలోని. ఆగడాల లంక ఛానల్ రోడ్డుపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి చనిపోయారు.భీమడోలు పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆగడాల లంక గ్రామానికి చెందిన సిరంగి మోహనరావు (40) వ్యక్తిగత పనులపై ఆగడాల లంక నుంచి గుండుగొలను గ్రామానికి మోటారు సైకిల్ పై బయలుదేరారు. మార్గమధ్యంలోని వడ్డిగూడెం గ్రామం సమీపంలో ముందుగా మోటారు సైకిల్ పై ప్రయాణిస్తున్న మోహనరావు వాహనాన్ని ఆగడాల లంక నుంచి గుండుగొలను వైపు వస్తున్న లారీ ఒకటి వెనుక నుంచి ఢీకొంది.ఈ సంఘటనలో మోహనరావు ఘటనా స్థలి లోనే చనిపోయారు.పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిత్యావసర వస్తువులపై జీఎస్టీ భారాన్ని తగ్గించిన ఎన్డీఏ ప్రభుత్వం





**– అద్దంపల్లిలో ఇంటింట ప్రచారం చేసిన మంత్రి సుభాష్**

**కె.గంగవరం,మేజర్‌న్యూస్ :** ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ 2.0తో పన్ను శ్లాబులను తగ్గించి,నిత్యావసర వస్తువులపై భారాన్ని తగ్గించడం ద్వారా పన్నుల వ్యవస్థను సులభతరం చేయడమే నూతన జిఎస్టి సంస్కరణల ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా అదివారం కె.గంగవరం మండలం అద్దంపల్లి గ్రామంలో పర్యటించి స్థానిక చేనేత కార్మిక సంఘాలకు, ప్రజలకు, వ్యాపార వర్గాలకు కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సరళీకృత పన్ను శ్లాబులు 5%, 12%, 18%, 28% ఉన్న పాత పన్ను శ్లాబుల స్థానంలో సామాన్య ప్రజలకు అందుబాటులో నిత్యవసర వస్తువులు అందించుట కొసం జీఎస్టీ పన్ను విధానంలో నూతన మార్పులు తీసుకు రావడం జరిగిందని, ఇప్పుడు ప్రధానంగా రెండు శ్లాబులు ఉన్నాయిని 5% మెరిట్ రేటు నిత్యావసర వస్తువులకు వర్తిస్తుందని, నిత్యావసర వస్తువులపై పన్ను తగ్గడంతో పేద, మధ్యతరగతి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని, వైద్య సామాగ్రిపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయబడిందన్నారు. బీమా పాలసీలపై మినహాయింపు, ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై గతంలో ఉన్న 18%జిఎస్టిని పూర్తిగా తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం చేనేత కార్మిక సంఘాల నాయకులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించడంతోపాటు, చేనేత రంగానికిపూర్వవైభవం తీసుకొస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టా వారి వేడుకకు హాజరైన శేషారావు



పెరవలి, మేజర్ న్యూస్ : ఉసులుమర్రు గ్రామంలో అక్టోబర్ 12వ తేదీ ఆదివారం మట్టా వారి రజస్వల వేడుకకు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ మాజీ శాసనసభ్యులు మరియు నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు హాజరై మట్టా ప్రసాద్ ఆదిలక్ష్మిల కుమార్తెను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శేషారావు వెంట వేలివెన్ను నీటి సంఘం అధ్యక్షులు బూరుగుపల్లి శ్రీనివాస్ ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే





**– ప్రతిభ పాటవాలే భూమికగా డీఎస్సీ నియామకాలు**
**– రాష్ట్రంలో విద్యా సంస్కరణలకు ఆద్యుడు ముఖ్యమంత్రి చంద్రబాబు**
**– మెగా డీఎస్సీతో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం**
**– కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** మెగా డీఎస్సీ నిర్వహణతో ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో మెగా డీఎస్సీలో ప్రతిభ చూపి ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన కొత్తపేట నియోజకవర్గానికి చెందిన అభ్యర్థులకు అయన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించిన 150 రోజుల్లోనే మొత్తం ప్రక్రియను అంత పూర్తి చేసి నియామకాలు చేపట్టడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి కాకముందు రాష్ట్రంలో టీచర్ల బదిలీలు మొదలైన అంశాలన్నీ రాజకీయ నాయకులు చేతుల్లోనే ఉండేవని అన్నారు. రాష్ట్రంలో విద్యాసంస్కరణలను అమలు చేస్తూ 10 వరకు డీఎస్సీలు నిర్వహించి 2లక్షల మంది ఉపాధ్యాయులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. టీచర్ల బదిలీలు మొదలైన అంశాలన్నీ ప్రతిభ ఆధారంగా కౌన్సిలింగ్ ద్వారా చేపట్టిన ఘనత సైతం ఆయనదేనన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకంగా చేసిన మెగా డీఎస్సీలో ప్రతిభ పాటవాలే భూమికగా ఉపాధ్యాయులను నియమించడంద్వారా నిరుద్యోగులకు ఎంతగానో మేలు జరిగిందన్నారు. డీఎడ్,బీఎడ్ చదువుకున్న యువత ఆశలను కూటమి ప్రభుత్వాన్ని నిజం చేసింది అన్నారు. మరో డీఎస్సీకి వచ్చే సంవత్సరం మార్చిలో నోటిఫికేషన్ ఇస్తామని విద్యాశాఖ మంత్రినారాలోకేష్ తెలపడం నిరుద్యోగులకు ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. యువతకు టీచరు ఉద్యోగాలు కల్పించడంతోపాటు, విద్యాభివృద్ధి ద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కూటమి ప్రభుత్వం నమ్ముతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఉపాధ్యాయుల భర్తీతోపాటు కార్పొరేట్ పాఠశాలలకు తగినట్లుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్న ఘనత మంత్రి నారా లోకేష్ కు దక్కుతుందన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణతా శాతం పెరిగిందని ఆయన అన్నారు. పిల్లలందరూ కార్పోరేట్ స్కూళ్ల వైపు వెళ్లకుండా ప్రభుత్వ పాఠ శాలల్లోనే చదువుకునేలా అనేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇందు కోసం ప్రతిభ కలిగిన టీచర్లను నియమించడం కోసం మెగా డిఎస్సీ నిర్వ హణ, కౌన్సెలింగ్ ద్వారా వారు కోరుకున్నచోట వారికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చేలాగా కూటమి ప్రభుత్వం పని చేసిందన్నారు. మెగాడిఎస్సిలో ప్రతిభ చూపి ఉద్యోగాలు సాధించిన వారికి నేడు సత్కారం నిర్వహించామన్నారు. వారు సైతం కూటమి ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ నిర్వహణ పట్ల చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. వారు భావితరాల భవిష్యత్తుకు తమ వంతు కృషి చేస్తారని ఆయన తన ఆకాంక్ష వ్యక్తం చేశారు. వారికి శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయినవిల్లి సత్తిబాబు గౌడ్, కొప్పిశెట్టి ప్రసాద్, గనిశెట్టి వీరేష్, కుసంపూడి రామకృష్ణ రాజు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శర్వాన్ మొబైల్ షాపును ప్రారంభించిన జ్యోతుల



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక కాకినాడ రోడ్డు దేవి సెంటర్లో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శర్వాన్ మొబైల్ షాపును జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈ సందర్భ ంగా జ్యోతుల నెహ్రూ మాట్లా డుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజలకు నిత్యవసర వస్తువులు అందుబాటులో ఉండే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టి పన్నును తగ్గించిందన్నారు. దీని లో భాగంగానే ఎలక్ట్రానిక్ వస్తువులకు భారీగా జిఎస్టి తగ్గిం చడంతో సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారింది అన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీ శర్వన్ మొబైల్ షాప్ అధినేత బండా శ్రీనివాస్ జ్యోతుల నెహ్రూను మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. దీపావళి పండుగను పురస్కరి ంచుకొని షాప్‌లో ఉన్న మొబైల్స్,టీవీలు, ఫ్రిడ్జ్‌లు వాషింగ్ మిషన్లకు జిఎస్టి తగ్గించి భారీ ఆఫర్లతో కొనుగోడు దారులకు అందించడం జరుగుతుందని నెహ్రూకి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్.వి అప్పలరాజు జీను మణి బాబు దేవరపల్లి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కార్యాలయం వర్గాలు తెలిపాయి. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలిపారు.

### విద్యార్థులు చదువుతోపాటు పార్ట్ టైం సంపాదనపై దృష్టి పెట్టాలి

**– శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** విద్యార్థులు డిగ్రీ చదువుతున్న సమయంలో పార్ట్ టైం ఉద్యోగాలు చేస్తూ సంపాదనపై దృష్టి పెట్టి తల్లి తండ్రులకు ఆర్థికంగా చేయూతని అందివ్వాలని శాసన మండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్ అన్నారు. పాలకొల్లు ఛాంబర్ ఆధ్వర్యంలో ఇంటర్ కళాశాల స్వర్ణోత్సవం, డిగ్రీ కళాశాల 30 వ వార్షికోత్సవం సందర్భంగా అక్టోబర్ 12వ తేదీ ఆదివారం నూతనంగా నిర్మించిన ఈ- క్లాస్ రూమ్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ మాట్లాడుతూ చదువుతో పాటు స్థానికంగా ఉన్న వ్యాపార సంస్థలలో, మెడికల్,ఇంజనీరింగ్ వర్క్ షాప్ లలో కూడా పనిచేసి స్కిల్స్ పొందితే, మీరే స్వయంగా అలాంటి వాణిజ్యాలు, సంస్థలకు అధిపతులుగా ఎదగవచ్చు అన్నారు. పాలకొల్లులో వివిధ రంగాలకు చెందిన 37 అసోసియేషన్స్ కలసి 50 సంవత్సరాల క్రితం నెలకొల్పిన విద్యాసంస్థను అత్యంత సమర్ధవంతమైన సంస్థగా తీర్చిదిద్దిన ఛాంబర్ నాయకులను ఆయన అభినందించారు.ప్రస్తుత టీమ్ కారుమూరి నరసింహారావు చైర్మన్ గా విద్యాసంస్థను నూతన ఒరవడిలోకి తీసుకొచ్చి ఎనలేని అభివృద్ధి చేశారని, నూతన యువ నాయకత్వాన్ని కూడా ప్రోత్సహిస్తూ ఈ ఛాంబర్ స్థాపించిన విద్యాలయాన్ని ఒక మోడల్ సంస్థగా అభివృద్ధి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ చైర్మన్ టీ కృష్ణమూర్తి,సెక్రటరీ–కరస్పాండెంట్ వెంకట సీతారామరాజు, ట్రెజరర్ రేపాక ప్రవీణ్ భాను, మజీ మునిసిపల్ చైర్మన్ బి.ఉషారాణి, అడబాల రమణ, కొమ్ముల మురళి కృష్ణ, జేపీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్‌కు నూతన్ నావల్ కేడర్ గౌరవ వందనం సమర్పించారు.